క్లుప్తంగా

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన నాయకులు



కిషన్‌రెడ్డితో బీజేపీ జిల్లా నాయకులు

భువనగిరి : కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కలిశారు. ఆయన మంత్రి పదవి చేపట్టిన సందర్భంగా పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కడియం రాంచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు చందా మహేందర్‌గుప్తా, ఊట్కూరి అశోక్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎలే చంద్రశేఖర్, పట్టణ, మండల కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, సురేష్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

చౌటుప్పల్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శనివారం ఈటలను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కలిసిన వారిలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసోజు భిక్షమాచారి, నాయకులు కదారి అయిలయ్య, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, గణేష్, రంజిత్‌కుమార్, లింగస్వామి ఉన్నారు.

నీట్‌పై విచారణ జరిపించాలి

మోత్కూరు : నీట్‌పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నీట్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని, దేశమంతా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యం మరువక ముందే మొన్న దేశ వ్యాప్తంగా నిర్వహించిన యూజీసీ, ఎన్‌టీఏ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని అన్నారు. ఆయన వెంట పార్టీ మండల నాయకులు దడిపల్లి ప్రభాకర్, కొంపెల్లి గంగయ్య ఉన్నారు.

దుర్వాసన వెదజల్లుతున్న పరిశ్రమ తనిఖీ



నిర్వాహకులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి శివారులో దుర్వాసన వెదజల్లుతున్న ఐఎన్ ఆగ్రోవిట్ పరిశ్రమను శనివారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డి సందర్శించారు. అనంతరం పరిశ్రమను తనిఖీ చేసి నిర్వాహకులతో మాట్లాడారు. కోళ్ల వ్యర్థాలతో చేపలకు దాణా తయారు చేస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతుందని స్థానికుల ఫిర్యాదు చేయడంతో పరిశ్రమను సందర్శించినట్లు, నిబంధన ప్రకారం నడుచుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, ఆర్ఐ బాణాల రాంరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

వలిగొండ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు పుస్తకాలు అమ్ముతున్నారని సమాచారంతో నాయకులు అక్కడికి వెళ్లి పుస్తకాలు పట్టుకొని ఎంఈఓకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన పుస్తకాల గదిని సీజ్ చేశారు. కార్యక్రమంలో మైసోల్ల నరేందర్, సాయివినయ్, చంద్రశేఖర్, పవన్, ఫర్దిన్ పాల్గొన్నారు.

పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న ఈఈ సత్యనారాయణ

మోత్కూరు : మున్సిపాలిటీలోని మెయిన్‌రోడ్డు విస్తరణ, డ్రెయినేజీ పనులను శనివారం పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ పరిశీలించారు. అనంతరం ఈఈ మాట్లాడారు. ఎగువ నుంచి వచ్చే వరద నీరు చెరువులోకి వెళ్లే విధంగా డ్రెయినేజీ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు ఈఈ సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనరసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, పబ్లిక్ హెల్త్ ఏఈ సురేష్, నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, బయ్యని రాజు ఉన్నారు.

నిధులున్నా.. పనులు సున్నా

- బీబీనగర్ చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చేందుకు రూ.4కోట్ల నిధులు మంజూరు
- గతేడాది ఆగస్టులో నిర్మాణ పనులకు శంకుస్థాపన
- 10 నెలలు గడుస్తున్నా ప్రారంభం కాని పనులు



మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చాల్సిన బీబీనగర్ చెరువు కట్ట



చెరువు కట్టపై ఏర్పాటు చేసిన మినీ ట్యాంక్‌బండ్ ప్లానింగ్ బోర్డులు

బీబీనగర్: బీబీనగర్ పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చేందుకు నిధులు మంజూరైనా పనులు మాత్రం ప్రారంభం కావడం లేదు. గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనమైన తర్వాత బీబీనగర్ మండలం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుంది. పారిశ్రామికంగా వాణిజ్య, వ్యాపార పరంగా దూసుకుపోతూ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అడ్డాగా మారింది. అయితే వివిధ ప్రాంతాల నుంచి వచ్చేవారు, మండల ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేందుకు మండలంలో చెప్పు కోదగ్గ విశాలమైన పార్కులు లేవు. దీంతో ప్రజలు ఆహ్లాదాన్ని, వినోదానికి నోచుకోవడం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వం హైదరాబాద్- వరంగల్ జాతీయ రహదారిని ఆనుకుని అత్యధిక విస్తీర్ణంతో ఉన్న మండల కేంద్రంలోని పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చాలని నిర్ణయించింది.

హెచ్ఎండీఏ నుంచి నిధులు మంజూరు

బీబీనగర్ పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ) సంస్థ నుంచి రూ. 4కోట్ల నిధులను మంజూరయ్యాయి. దీంతో గతేడాది ఆగస్టు 20న అప్పటి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చెరువు కట్టపై మినీట్యాంక్ బండ్ పనులకు శంకుస్థాపన చేశారు. 10నెలలు గడుస్తున్నా నేటికీ పనులు ప్రారంభం కాకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

చెరువును సందర్శించిన ఎమ్మెల్యే..

మిని ట్యాంక్ బండ్ పనులకు నిధులు మంజూరైనా టెండర్ సైతం పూర్తి కాగా గుత్తేదారుకు చేయాల్సిన అగ్రిమెంట్ ప్రక్రియ పెండింగ్‌లో ఉండడంతో నేటికీ వరకు పనులు ప్రారంభం కావడం లేదు. కాగా ఇటీవల ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చెరువు కట్టను పరిశీలించి హెచ్ఎండీఏ అధికారులతో చర్చించారు.

> **అగ్రిమెంట్ ప్రక్రియ పెండింగ్‌లో ఉంది**
>
> బీబీనగర్ చెరువు కట్టను మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చేందుకు హెచ్ఎండీఏ నుంచి రూ. 4కోట్లు మంజూరయ్యాయి. పనులకు సంబంధించి టెండర్ పూర్తి కాగా కాంట్రాక్టర్‌తో చేసుకోవాల్సిన అగ్రిమెంట్ ప్రక్రియ పెండింగ్‌లో ఉంది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరలో పనులు జరిగేలా చూస్తాం.
>
> – వెంకన్న, హెచ్ఎండీఏ, ఏఈ

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్టరూరల్ (ఆలేరురూరల్) : రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసం కేబినేట్‌లో రూ.2లక్షల రుణమాఫీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అదేవిధంగా రైతు భరోసాకు కూడా మంత్రి వర్గ ఉపసంఘం ప్రభుత్వం నియమించిందని, అర్హులైన వారందరికీ రైతు భరోసా వస్తుందని తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి అనురాధ, ఏడీఏ వెంకటేశ్వర్లు, అన్ని మండలాల ఏఓలు, ఏఈఓలు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు బానిసలైతే భవిష్యత్ అంధకారమే

యువత డ్రగ్స్‌కు బానిసలైతే తమ భవిష్యత్ అంధకారమే అవుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలోని వీఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, మాదక ద్రవ్యాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. వాటికి అలవాటు పడితే మానసికంగా, శారీరకంగా ఆరోగ్యాలను, జీవితాలను నాశనం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్‌కుమార్, రూరల్ సీఐ కొండల్‌రావు, ఎస్ఐ వెంకటశ్రీను, ప్రిన్సిపల్ అయ్యప్ప, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌కు వినతి

ఆలేరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు నియోజకవర్గ పరిధిలోని లారీ ఓనర్ అసోసియేషన్ సభ్యులు సమస్యలను పరిష్కరించాలని శనివారం వినతిపత్రం అందజేశారు. యాదగిరిగుట్ట మండలంలోని రామాజీపేటలో గల స్టేట్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్ గోదాంలో, సీసీఐ వారు కొనుగోలు చేసిన పత్తి రవాణా విషయంలో స్థానిక ఆలేరు లారీ ఓనర్లకు అన్యాయం జరుగుతుందని తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ ఒలిమియా, ఉపాధ్యక్షుడు అజయ్, సెక్రటరీ ఎండీ సయ్యద్ ఆసిఫ్, సంతోష్‌రెడ్డి, వెంకటేష్, వెంకట్‌రెడ్డి, నర్సింహ, బాలరాజు, రఘు, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేష్ తదితరులున్నారు.

పెండింగ్ పనుల పూర్తికి ప్రత్యేక కార్యాచరణ

- సర్వసభ్య సమావేశంలో ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం



మాట్లాడుతున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి

రామన్నపేట : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను ప్రత్యేక కార్యాచరణతో పూర్తి చేయనున్నట్లు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం ఎంపీపీ పూస బాలమణి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులలో అత్యాధునిక వ్యవస్థను తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా పిల్లల భవిష్యత్‌కు బాటలు వేస్తుందన్నారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రయత్నించాలని విద్యాధికారులను ఆదేశించారు.

సమస్యలపై సభ్యుల ఏకరువు.. వినతులు

మండలంలో నెలకొన్న పలు సమస్యలను సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, చిట్యాల-భువనగిరి రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని ఎంపీటీసీ ఎండీ రెహాన్, గర్భిణులను స్కానింగ్ కోసం ఇతర ప్రాంతాలకు పంపి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎంపీటీసీ బడుగు రమేష్, మందుల కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా ప్రజాప్రతినిధులు మండలంలోని పలు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్‌ఎంపీపీ, సింగిల్‌విండో చైర్మన్‌లను ఎంపీ, ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు. సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జెడ్పీటీసీ పున్నలక్ష్మి, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, ఎంపీటీసీలు వనం హర్షిని, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, ఏనుగు పుష్ప, గోగు పద్మ వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



భూదాన్‌పోచంపల్లి : సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

యాదగిరిగుట్ట : రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగానే ఒకే దఫాలో రూ.2లక్షల రుణమాఫీ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరగనుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఒకే దఫాలో రుణమాఫీ చేయాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తూ పట్టణంలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని పండుగలా మార్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం యాదగిరిపల్లిలో గల శ్రీ హయగ్రీవస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో రైతు రుణమాఫీ అమలుకు క్యాబినేట్ ఆమోదం తెలిపినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. 6నెలల్లోనే ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.31వేల కోట్ల రుణమాఫీ చేస్తామని నిర్ణయించడం సంతోషకరమన్నారు. త్వరలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే ప్రక్రియ కూడా ప్రారంభమవుతుందన్నారు. బస్వాపురం రిజర్వాయర్ నుంచి గోదావరి జలాలను తీసుకొచ్చి భువనగిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, గునిగంటి రమేష్ గౌడ్, తొట శ్రీనివాస్, కౌన్సిలర్లు భోగ భానుమతి విష్ణు, మోటె రజిత రాజు, నాయకులు కాసుల అంజయ్య, బండారు ప్రకాశ్‌రెడ్డి, పక్కీరు మల్లారెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, సతీష్‌చారి, పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

వలిగొండ : తెలంగాణలో రైతులకు రుణమాఫీ చేయడానికి హర్షిస్తూ కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న, రేఖల ప్రభాకర్, మైసొల్ల యాదగిరి, చిలుకూరి సత్తిరెడ్డి, చిట్యాల స్వామి, ప్రమోదు, తదితరులు పాల్గొన్నారు.

తీర్మానాలు లేకుండానే ముగిసిన సమావేశం



ప్రజా ప్రతినిధులను సన్మానించిన అధికారులు

మోత్కూరు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం నిర్వహించిన చివరి మండల సర్వసభ్య సమావేశం ఎలాంటి తీర్మానాలు చేపట్టకుండానే ప్రజాప్రతినిధుల సన్మానాలతో ముగిసింది. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తుండటంతో వారికి అధికారుల ఆధ్వర్యంలో సన్మానాలు చేశారు. ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల, బాధ్యులైన అధికారులు రాకుండా కింది స్థాయి అధికారులను పంపడంతో వారిపై కలెక్టర్‌కు నివేదిక సమర్పించనున్నట్లు ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు, కింది స్థాయి అధికారులు పలు సమస్యలు, అభివృద్ధి పనులపై ప్రస్తావించారు. సమావేశం అనంతరం ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలను అధికారులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, సీడీపీఓ జ్యోష్న, ఎంపీఓ రఫూఫ్అలీ, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏపీఓ కరుణాకర్, ఏఈలు వెంకటేష్, మెంట స్వామి, దామోదర్, హార్టికల్చర్ క్లస్టర్ ఆఫీసర్ ఎస్.కె.నసీమా, పీహెచ్‌సీ డాక్టర్ ఎం.హేమంత్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రణయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 13వ వార్డులో రూ.22లక్షలతో నీటి సరఫరా పనులు, రూ.12లక్షలతో మున్సిపాలిటీ పరిధిలో డ్రెయినేజీల నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం సాధారణ నిధులతో తెలంగాణ హరితహారం, పట్టణ ప్రగతి పనులు చేట్టాలని ఏకగ్రీవ తీర్మాణాలు చేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు కొంగరి కృష్ణ, పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, మల్లారెడ్డి, భానుమతి, రజితరాజు, దేవరాయ కుమార్, కోఆప్షన్ సభ్యుడు నర్సింహ, మేనేజర్ శ్రీనివాసస్వామి, ఏఈ సిబ్బంది ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఆలోచన విరమించుకోవాలి

భువనగిరిటౌన్ : బొగ్గు బావులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కేంద్ర ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని, సింగరేణికి బొగ్గు బావులను కేటాయించాలని డిమాండ్ చేస్తూ శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, బోడ ఉదయభాగ్య, జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, నాయకులు సిలివేరు ఎల్లయ్య, పాలడుగు రవి, రాంబాబు, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

రాజాపేట : మండలంలోని రఘునాథపురం ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు దాతల సహకారంతో శనివారం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల స్థల, గదుల నిర్మాణ దాత సంగిశెట్టి శంభయ్య సహకారంతో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర సామగ్రిని అందజేసినట్లు హెచ్‌ఎం కె.మనోజ్ తెలిపారు. కార్యక్రమంలో శంభయ్య కుమారుడు సంగిశెట్టి రవికుమార్, కుమార్తె గద్దమీది పద్మ, ఉపాధ్యాయులు బింగి భాస్కర్, ఆంజనేయులు, కీసరి రమేష్, శ్రీనివాసచారి, నవీన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం



వలిగొండ : ధ్వజారోహణం చేస్తున్న వేదపండితులు

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అనుబంధ దేవాలయమైన శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం అంకురార్పణ, హోమం, ధ్వజారోహణం, గరుడ ముద్ద, తీర్థ ప్రసాద వితరణ మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి తీరు కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్‌బాబు, కొమ్మారెడ్డి సరేష్‌రెడ్డి, సుదర్శన్, నాగయ్య, కొత్త రామచంద్రం, రవీందర్, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో హోమం

మోత్కూరు : పట్టణంలోని శ్రీపద్మావతి గోదాదేవి వేంకటేశ్వరస్వామి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం భక్తులు భక్తి శ్రద్ధలతో హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శాంతి పఠం, వేద విన్నపములు, ద్వార తోరణ పూజలు, మూర్తి కుంభారాధన, చతుష్టాషణ, అగ్నిప్రతిష్ఠ, మైన హోమం, పూర్ణాహుతి, మంగళ శాసనం, తీర్థ ప్రసాదం లాంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత ఎగమాటి అరుణరాంరెడ్డి దంపతులు, ఆలయ స్థల దాత సూరం రమాదేవి సోమిరెడ్డి దంపతులు, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు సోలిపురం చంద్రారెడ్డి, అధ్యక్షుడు ముప్ప వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కొప్పుల కరుణాకర్‌రెడ్డి, బండా మల్లేష్, ప్రధాన కార్యదర్శి సోమ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి మెట్టు మంగేష్, కోశాధికారి వెంకట్‌రెడ్డి, ప్రతినిధులు సోమయ్య, శైలజ, తిరుమల్‌రెడ్డి, బాలాజీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మోత్కూరు : హోమంలో పాల్గొన్న భక్తులు

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నీట్ పరీక్షపై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ స్పందించకపోతే బీజేపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. నీట్, నెట్ పరీక్ష పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు కుక్కట్ల శివాని, జిల్లా సహాయ కార్యదర్శి రాహుల్, ఉదయ్, జగన్, భవ్య, నేహాల్, వరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

మోత్కూరు : మండలంలోని రాగిబావి గ్రామంలో సర్వే నం 120, 121లో ఉన్న 3ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని కోరుతూ శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్తులు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో 3ఎకరాలలో 11మంది దళిత లబ్ధిదారులకు భూ పంపిణీ చేశారని, అందులో భాగంగా మరో 10మంది లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సి ఉందని, అందులో ఐదుగురు లబ్ధిదారులు పాస్‌పుస్తకాలు అక్రమంగా పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ధర్నాలో రాజు, నర్సింహ, ఉపేంద్ర, లక్ష్మయ్య, బక్కమ్మ, చంద్రయ్య పాల్గొన్నారు.

ఘనంగా రుద్ర హోమం



హోమంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని శ్రీమద్దెలమ్మదేవి ఆలయంలో శనివారం మూల నక్షత్రం సందర్భంగా శ్రీ చండీసహిత రుద్రహోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ హోమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సూరెపల్లి రాము, ఉపాధ్యక్షుడు దామోదర్, ప్రధాన కార్యదర్శి కడవేరు రమేష్, కోశాధికారి తడక వెంకటేశ్, సీత రాజేంద్రప్రసాద్, చంద్రమౌళి, మెరుగు నందం, దోర్నాల మధుసూదన్, భాస్కర్, వాసుదేవ్, మంత్రి రాములు, చిక్క భిక్షపతి, ఏలే కిరణ్‌కుమార్, వనం కృష్ణ, గుజ్జ శ్రీనివాస్, తడక అనిల్‌కుమార్, గర్దాస్ నరేశ్, శ్రీను, చందు, గణేశ్ పాల్గొన్నారు.

ప్రమీల మృతికి నివాళి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి తల్లి మర్రి ప్రమీల (70) శనివారం గుండెపోటుతో మృతి చెందింది. దీంతో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూధన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, నాయకులు గునిగంటి రమేశ్, బండారు ప్రకాశ్‌రెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, పక్కీరు మల్లారెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి, కాసుల అంజయ్య, తదితరులు ప్రమీల మృతదేహాన్ని సందర్శించారు. అనంతరం మృతురాలి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

కుటుంబానికి పరామర్శ

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గవ్వల అయిలయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం మృతుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పరామర్శించారు. ఆయన వెంట ఎం.రామకృష్ణారెడ్డి, పాండరి, యాదయ్య, మల్లయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

అంజయ్యగౌడ్‌కు సన్మానం

చౌటుప్పల్ : చౌటుప్పల్ సింగిల్ విండో ఇన్‌చార్జ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన చెన్నగోని అంజయ్యగౌడ్‌ను శనివారం స్థానికంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సైదులుగౌడ్, నాయకులు వెంకటయ్య, ఇంద్రసేనారెడ్డి, నర్సింహగౌడ్, దేవేందర్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

గుండాల : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని మండలంలోని వెల్మజాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మొరిగాల ఉపేందర్ సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

మోడ్రన్ ధోబీఘాట్‌లను నిర్మించాలి

బొమ్మలరామారం : రజకులకు మోడ్రన్ ధోబీఘాట్‌లను నిర్మించాలని రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని బండకాడిపల్లి గ్రామంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఎడిజర్ల భూపాల్, జూపల్లి భరత్, బాలకృష్ణ, మహేష్, అనిల్, జంగయ్య, గణేష్, లింగయ్య, పాపులు, భూములు, నగేష్, రాములు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

భువనగిరి రూరల్ : అర్హులైన ప్రతీఒక్కరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని హన్మాపురంలో సర్వే నంబర్ 28లోని 76ఎకరాల భూమి ఉందని, ఇళ్ల, స్థలాలు లేని వారు గుడిసెలు వేసుకున్నారని, వారందరికీ పట్టాలతో పాటు కొత్త ఇళ్లు మంజూరు చేయాలని నేడు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి రూరల్ : గ్రామపంచాయతీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బొల్లెపల్లి స్వామి కోరారు. సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ శనివారం ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు గునుగుంట్ల కల్పన శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ కార్యదర్శి కునుసోతు శంకర్, గడుగు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

రామన్నపేట : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో ఆమె మాట్లాడారు. డిమాండ్ల సాధన కోసం ఈనెల 24న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం మండల కన్వీనర్ గొరిగె సోములు, జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, మండల అధ్యక్ష, కార్యదర్శులు జినుక రమ, గంజి జయమ్మ, సరళ, సత్తమ్మ, సావిత్ర, సుగుణమ్మ పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని వినతి

భువనగిరిటౌన్ : గ్రామ రెవెన్యూ అధికారులను రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ హనుమంతు కే.జెండగేకు వినతిపత్రం అందజేశారు. వారిలో సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ, కోశాధికారి కె.శ్రీనివాస్, రాష్ట్ర జిల్లా నాయకులు దబ్బేట కృష్ణ, శ్రీరామ్ రమేష్, నరసింహారెడ్డి, శ్రీనివాస్, శంకర్ జ్యోతి నవనీత ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వలిగొండ : మండలంలోని లోతుకుంట మూసీ పరివాహక ప్రాంతం నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను శనివారం మండల పోలీసులు పట్టుకున్నారు. మండలానికి చెందిన పాక శ్రీశైలం ట్రాక్టర్‌తో అక్రమంగా ఇసుక తరలిస్తున్నాడనే సమాచారం మేరకు దాడిచేసి ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.